# శ్రీకాళహస్తిలో ముగిసిన దసరా మహోత్సవాలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త** ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో గత పదిరోజులుగా నిర్వహించిన దసరా మహోత్సవాలు ముగిసాయి. మంగళవారం కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు, ముత్యాలమ్మఆలయం, ఏడుగంగమ్మల ఆలయం, సంతమైదానంలోని అంకాళమ్మ



పొన్నాలమ్మ ఆలయంలో హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారు భాస్కరపేటలోని నల్లగంగమ్మల అమ్మవారు, ఉప్పువీధి, బజారువీధుల్లో వెలసిన వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. కాగా వేడాం గ్రామంలో వెలసిన దక్షిణకాళికాదేవి ఇక కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో విశేషాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక ఏడుగంగమ్మల అమ్మవారు, శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన జ్ఞానప్రసూనాంబ అమ్మవారు, బొమ్మల కొలువులో ఉన్న జ్ఞానప్రసూనాంబ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. కాగా కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ సంతమైదానంలోని అంకాళమ్మ, బంగారమ్మ కాలనీలోని బంగారమ్మ అమ్మవార్లు వివిధ అలంకరణలో దర్శనమిచ్చారు. కాగా పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శీతలాంబ ఆలయం వద్ద చివరిరోజు స్కిట్ మాజీ ఛైర్మన్ వి.గురుధశరధన్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి ఏడాది కొత్తపేటలోని శీతలాంబ ఆలయం వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారికి ప్రతిరోజు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. దుర్గమ్మ కొండపైకి రెండు వైపుల మెట్ల మీద విద్యుత్‌దీపాలు కనువిందుచేశాయి. ఇఒ వికె సాగర్‌బాబు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో దసరా ఉత్సవాలను ఘనంగా ముగించినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కనకాచలం, ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉత్సవాల నిర్వహణ పట్ల అధికారులకన్నా చొరవ చూపారు. ప్రతి రోజూ అనుబంధ ఆలయాలకు వెళ్ళి అక్కడ భక్తులకు సదుపాయాలు, పూజల్లో సమయపాలన, వచ్చిన భక్తులకు సుదర్శనం కార్యక్రమాలను పర్యవేక్షించారు. దాంతో కనకాచలం, ముత్యాలమ్మ ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడూ సుదర్శనం చేసుకొనుటకు సుగమమైంది. గతంలో ఏ ఛైర్మెన్ చూపని రీతిలో అంజూరు తారక శ్రీనివాసులు భక్తులకు సుదర్శనం కోసం ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి ప్రజల మన్ననలనుఅ ందుకున్నారు.

ఛైర్మెన్ చొరవతో ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత కల్గింది. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్ని పట్టణానికి సుపరిచయస్తులైన బుజ్జి మేస్త్రీ సారథ్యంలో హోమాలు నిర్వహించారు. హోమాలకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 24, ప్రభాతవార్త':** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి రోజున శ్రీ గంగా పార్వతి సమేత మల్లిఖార్జున స్వామి వారలు హంసవాహనంలో కొలువై త్రిలోక సంచారానికి ప్రతీకగా కనులు పండువగా తెప్పపై ముమ్మారు జల విహారం గావించారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని 8,95,707 మంది భక్తులు

# స్వామి అమ్మవార్లు హంస వాహనంపై నదీ విహారం

## - ఇంద్రకీలాద్రి పరిసరాలు భవానీల సాగరం

దర్శించుకున్నారు. ప్రసాదం టికెట్లు 14,17,110లు, రూ.500లు టికెట్లు 24,961లు, రూ.300లు టికెట్లు 18,249 లు, రూ.100లు టికెట్లు 35008 లు, కేశఖండన టికెట్లు 62,545 లు ద్వారా ఆదాయం సమకూరింది.

- తిది ద్వయంలో రెండు అలంకారములతో శ్రీ దుర్గమ్మ : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నవరాత్రుల పర్వంలో చివరి రోజు శ్రీ దుర్గమ్మ తిథిద్వయం కావడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారి అలంకరణ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో దర్శనమిచ్చి భక్తుల జేజేలు అందుకుంది. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరిగిన ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయాధికారులు, రెవెన్యూ, పోలీస్, ఎన్‌సిసి, హెల్పింగ్ హ్యాండ్స్ తదితర పలు వితరణ సంస్థల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

నవరాత్రులు అనంతరం భవానీ మాలధారణ భక్తులతో విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్‌ల తదితర ప్రాంతాల నుండి విజయవాడ ప్రాంతాలు భవానీల సంద్రం పొంగిపొర్లింది.

**- నవరాత్రుల్లో శ్రీశ్రీశ్రీ పోలమాంబ దేవి అమ్మవారు**

ఇంద్రకీలాద్రి దిగువ వన్‌టౌన్‌లో కొలువైన శ్రీ పోలమాంబ దేవి అమ్మవారు దసరా నవరాత్రుల్లో రోజుకో అలంకారంతో దర్శనమిచ్చింది. పోలమాంబ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో నిర్వహించిన కుంకుమపూజల్లో భక్తులు విరివిగా పాల్గొని పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ అర్చక స్వాములు తెలియచేశారు.

# బిరదవాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## - ఎదురెదురుగా వస్తూ ఢీకొన్న ద్విచక్ర వాహనాలు
## - ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు
## - ఒకరి పరిస్థితి విషమం

**నాయుడుపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త** నాయుడుపేట మండలం బిరదవాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అతివేగంగా ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట మండలం బిరదవాడ గ్రామానికి చెందిన కార్తీక్, ఆనంద్‌బాబులు మోటార్‌బైక్‌పై వెళ్లి నాయుడుపేటలో పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. మార్గం మధ్యలో బిరదవాడ జాతీయ రహదారి సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన మోటార్‌బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కార్తీక్ (22), మరో వలస కూలీ మృతిచెందగా, ఆనంద్‌బాబు, సంతోష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాలను నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలంలో ట్రాఫిక్ జామ్ కాకుండా తగు చర్యలు చేపట్టారు.

### ఆయన లేకుండా తొలిసారిగా తిరుమలకు వెళ్లా
### - చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఎమోషనల్ ట్వీట్

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** నా భర్త చంద్రబాబు నాయుడు లేకుండా తొలిసారి తిరుమలకు వెళ్లాను..ఎపుడూ కుటుంబ సభ్యులతో ఊరు వచ్చే నేను ఆయన జైలులో ఉన్న కారణంగా ఇవాళ ఒంటరిగా నారావారిపల్లెకు వెళ్లానని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు.. ఈ ప్రయాణం నాకు ఎంతో బాధ కల్గించిందన్నారు.. ప్రతి నిముషం భారంగా గడిచిందని, ఆ ఏడుకొండులవాడి దయతో , మా ఊరు నాగాలమ్మ తల్లి కృపతో, ప్రజల మద్దతుతో నిజం గెలుస్తుందని నమ్ముతున్నానని పేర్కొన్నారు.

# దివ్యఖురాన్ పఠనంపై అన్ని వర్గాలలో ఆసక్తి పెంచిన అతాఉల్లా ఖాస్మి

## వందలాది మంది చేత అక్షరాలు దిద్దించిన పుణ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని ముస్లింలో హెచ్చుశాతం మందికి దివ్యఖుర్‌ఆన్ పఠించాలనే జిజ్ఞాస ఉన్నా వివిధ కారణాలతో దూరమయ్యారు. అయితే 21 రోజుల్లో దివ్యఖుర్‌ఆన్‌ను చదవటం నేర్పించుటకు కలకత్తాకు చెందిన మౌలానా అతాఉల్లాహ్ అన్సి ఖాస్మి చొరవ చూపారు. ఆయన తిరుపతి మహానగరంలో సుమారు వెయ్యిమందికి శిక్షణ ఇచ్చారు. శ్రీకాళహస్తికి చెందిన జమాయితుల్ ఉలమ నిర్వాహకులు ముఫ్తీ నయిం సాహెబ్, మౌలానా హాఫీజెఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్‌లు చొరవ చూపారు. ఈ మేరకు జామియామస్‌సిద్, నూర్‌ఏమస్‌జిద్, మస్‌జిద్‌యే ఖుబా నిర్వాహకులతో చర్చించారు. ఏ ఇంటిలో అయితే ఇల్లాలు విద్యావంతురాలౌతారో ఆ ఇల్లు ఇరుగుపొరుగు విద్యావంతులుగా మారుతారని సమాజం, మన సంప్రదాయాలపట్ల అవగాహనతో జీవితాలు సుఖ సంతోషాలతో తులతూగుతాయనే లక్ష్యంతో మహిళలకు కూడా అరబ్బి నేర్పి తద్వారా ప్రతి ఇంటిలో దివ్యఖుర్ ఆన్ పఠనంపై ఆసక్తి పెంచారు.



**21 రోజుల్లో వందలాది మందిలో ఉత్సాహం:**

శ్రీకాళహస్తిలోని వందలాది మంది యువకులు, మధ్య వయస్కులు, వృద్ధులు, మహిళలకు దివ్యఖుర్‌ఆన్ పఠనంపై ఆసక్తి కల్పించారు. ప్రతి రో జూ ఒకటి నుంచి ఒకటిన్నర గంటల పాటు ఆయన శిక్షణ ఇచ్చారు. ఎందరికో దివ్యఖుర్ ఆన్ పఠనంపై ఆసక్తి చూపారు. అందరిలో ఉత్సాహం పెంచుటకు మత గురువు మౌలానా అతాఉల్లాహ్ అన్సి ఖాస్మి అనుసరించిన విద్యా బోధన సత్ఫలితాలు ఇచ్చాయని చెప్పవచ్చు. ఆయన బోధన విధానం అందరిని ఆకట్టుకుంది. ఆయన ఓ వైపు అక్షరాలు దిద్దిస్తూ ఆచరించాల్సిన విధానాలను ఎంతో సునాయాశంగా అర్థమయ్యే రీతిలో బోధించారు. ముఖ్యంగా ప్రతి రోజూ మహమ్మద్ ప్రవక్త ఆచరించిన విధానాలు ఆయన సందేశాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఏ విద్య అయినా ప్రారంభంలో కష్టంగానే ఉంటుందని అయితే సాధన చేస్తే ఏదో అసాధ్యం కాదని నూతనోత్సాహాన్ని కల్పించారు. ఓ వైపు అరబ్బి అక్షరాలను దిద్దిస్తూ 'తెలుగు'లో కూడా వివరిస్తూ శిక్షణ ఇచ్చారు.

**వ్యాకరణంపై ప్రత్యేక దృష్టి:**

ఏ భాషకైనా సునాయాసంగా నేర్చుకోవాలంటే వ్యాకరణం ముఖ్యం. తెలుగు, సంస్కృతం, ఆంగ్లం భాషల్లో వ్యాకరణంతో ముడిపడి ఉంటుంది. అలాంటిది అరబ్బి భాషలో కూడా ఈ ప్రయోగాన్ని ఆయన ఎంతో సునాయాసంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. భాషపై పట్టు సాధించాలంటే వ్యాకరణం ఎంతో ముఖ్యమని ఆయన బోధించారు. ఈ నేపథ్యంలో అరబ్బిలోని 29 అక్షరాలతో పాటు వ్యాకరణాన్ని ఆయన నూరి పోసారు. ఇక అక్షరాలు కలిపి చదవటానికి శ్రీకారం చుట్టారు. వ్యాకరణంను సులభరీతిలో అర్థమయ్యేటట్లు తెలుగు భాషలోని వ్యాకరణాన్ని ఉటకాయిస్తూ ఆయన శిక్షణ ఇచ్చారు. 29 అక్షరాలను ఎలా ఉపయోగించాలి? ఎప్పుడు ఏ సమయంలో ఎలా వాడాలి అనే విధానాన్ని విశదీకరించారు. దాంతో అరబ్బి భాషను నేర్చుకోవాలనే సంకల్పం ఉండీ ఆచరించలేని వారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడింది. దీనికి తోడు నమాజులు ఆచరించాల్సిన అంశాలను సర్వసాధారణంగా చేస్తున్న తప్పులను సరిదిద్దారు. ప్రార్థన, ధ్యానాలతో అల్లాహ్‌ను మనం ఆసన్నం చేసుకోవచ్చుననే అంశంపై ఎన్నో ఉదాహరణలతో వివరించారు.

భాష నేర్చుకునే సయయంలో కొంత కష్టం ఇబ్బంది ఉంటుందని సాధన చేస్తే ఏదీ ఆసాధ్యం కాదని ఆయన ఉత్సాహ పరచారు. నవంబర్ 1 నుంచి వరదయ్యపాళెంలో ముస్లింలకు శిక్షణ ఇవ్వటానికి అక్కడి ముస్లిం ముందుకు వచ్చారు.

# ఆంధ్రరాష్ట్రానికి మేలు జరగాలంటే సైకో పోవాలి

## -ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపార నష్టం కలిగిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, నియంతృత్వ ధోరణితో సైకో మాదిరిగా కొనసాగుతున్న పరిపాలన అంతమైతేనే రా ష్ట్రానికి మేలు జరుగుతుందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభిప్రాయపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బంగారం కొట్ల కూడలిలోగల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద సోమవారం సైకోపోవాలని రాసివున్న కాగితాలను పార్టీ నాయకులు దగ్ధంచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పిలుపు మేరకు విజయదశమి పర్వదినం నాడు దేశం చేసు_ది రావణాసుర దహనం, మనం చేద్దా జగనాసుర దహనం కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పార్టీ నాయకులు నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, కళ్యాణం సోదరులు, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, గుత్తా సురేష్, బొందిలి బాలాజీసింగ్, షేక్ సయ్యద్ అన్వర్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్ల జోజి, మారేపల్లి శౌరి, గుత్తా పార్థసారధి, నలజాల రామకృష్ణ బాబుర, పబ్బిశెట్టి బాబ్జి, తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సైకో పోవాలని రాసివున్న కాగితాలను దగ్ధం చేస్తున్న టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, శ్రీరాం రాజగోపాల్, మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు.

# పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

## సమన్వయంతో చట్టపరంగా ముందుకెళ్లాలి - రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత

**అనంతపురం, అక్టోబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి** అందరినీ సమానంగా చూస్తూ పాదర్శకంగా విధులు నిర్వర్తించాలని రాష్ట్రం



హోంమంత్రి తానేటి వనితను సన్మానిస్తున్న డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 28 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో మంత్రితో పాటు డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న దానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉంటాయన్నారు. అందరినీ సమానంగా చూస్తూ విచక్షణతో మెలగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. అందర్నీ సమన్వయం పరుచుకుని ముందుకెళ్లాలన్నారు. రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడికి లోనుకాకుండా సాఫీగా పని చేయాలన్నారు. ఎవరైన బాధితులు న్యాయం కోసం మన వద్దకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి సకాలంలో చర్యలు తీసుకోవాలన్నారు. మహిలల సమస్యలతో కూడా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నిరక్ష్యం వహించరాదని చెప్పారు. మన ప్రవర్తన బాగుండాలన్నారు. పోలీసుస్టేషన్లకు వచ్చే ప్రజల మానసిక ఆలోచనలకు అనుగుణంగా చట్టపరంఆ వ్యవహరించాలన్నారు. పోలీసుల మెరుగైన పనితీరుకు ఉదాహరణ ఇటీవల ఏలూరులో అమ్మాయిపై యాసిడ్ దాడి జరిగిందని, తక్షణమే స్పందించి ఆస్పత్రిలో చేర్పించి ప్రాణాలను కాపాడేందుకు యత్నించారని, కానీ ఆ అమ్మాయి చనిపోయిందన్నారు. ఆ కేసు ని ంధితులను కేవలం మూడున్నర నెలల కాలంలో 20 సంవత్సరాల వరకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. ఆ అమ్మాయి కుటుంబానికి కూడా పరిహారం అందిందని చెప్పారు. రాష్ట్రంలో గత ఏడాది 122 కాలక కేసుల దర్యాప్తు పర్యవేక్షణను జిల్లా ఎస్పీలకు అప్పగించామని అఆన్నారు. ఈ సంవత్సరం కూడా ఎస్పీలకు ఒక్కొక్కరికి 50 కేసులను అప్పగించగా ఇప్పటికే 30 కేసుల వరకు తీవ్ర శిక్షలు పడ్డాయని అన్నారు.

మహిలల భద్రత కోసం దిశ యాప్, అవినీతి నిరోధక అప్లికేషన్‌లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే 1.24 కోట్ల మంది రిజిస్ట్రరు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రట పోలీసు శాఖ భారీగా టెక్నాలజీని వినియోగిస్తోందని చెప్పారు.

సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. గంజాయి నియంత్రణకు గట్టి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల్లో కూడా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్‌డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనబరిచిన ప్రొటేషనరీ డీఎస్పీలకు రాష్ట్ర మంత్రి చేతులమీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు.



# అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఓటర్ల జాబితాలో వైఎస్సార్సీఅవకతవకలు

## -టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శ

**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలకు వైకాపా పాల్పడుతోందని టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు.. మంగళవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు.. సామాన్య ప్రజలు మొదలుకొని అన్నివర్గాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని దృఢసంకల్పంతో ఉన్నారని తెలిపారు.. అధికారాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే వైకాపా అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతోందని విమర్శించారు.. ఎవరైతే ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారో, ఎవరైతే కుట్రలు పన్నుతోంది ..అందుకు గ్రామాలు, పట్టణాల్ల ఉన్న వలంటీర్ల వ్యవస్థలోని వలంటీర్లను వాడుకుంటోందని దుయ్యబట్టారు.. ప్రభుత్వ వ్యతిరేకుల ఓట్లను తొలగించేందుకు కుంటి సాకులు చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.. కొన్ని చోట్ల బిఎల్‌ఓలను బెదిరించి ఓట్ల జాబితా నుంచి పేర్లు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. కొందరు అధికారులను భయపెట్టటం, బెదిరించటం లేక పోస్టింగ్‌లు ఇస్తామని ఆశ చూపటం జరుగుతోందని అన్నారు.. కొందరు ఉద్యోగులు వైకాపాకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఇటీవల పర్చూరులో 14 వేలకు పైగా ఫామ్7లను పెట్టారన్నారు. ఇక్కడ దుర్మార్గంగా వ్యవహరించారని ఆరోపించారు.. ఈ గ్రామంలో పుట్టినప్పటినుంచి ఉన్నవారు 189 మంది పేర్లను తొలగించాలని ప్రయత్నించారని అన్నారు.. ఈ సమాచారాన్ని మేం ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.. అయినా ఫలితం లేదన్నారు.. ఎన్నికల సంఘానికి పదే పదే చెప్పినా ఎన్నికల సంఘంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వాధికారులకు వైకాపా నాయకులు ఓటు హక్కును హరిస్తున్నారని చెప్పినా ఎవరూ పట్టించుకోవటం లేదన్నారు. దీనిపై హైకోర్టుకు వెళ్తామన్నారు.. హైకోర్టు స్పందించి భారత ఎన్నికల కమిషన్‌నుంచి కిందిస్థాయిలో ఉండే బిఎల్‌ఓలకు వరకు మొత్తం సమాచారాన్ని కోర్టుకు సమర్పించండని కోర్టు చెప్పిందని అన్నారు.. ఇది మంచి పద్ధతి కాదని హైకోర్టు వైకాపా ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందన్నారు.. అపుడు వైకాపా ప్రభుత్వం కంటితుడుపుగా అధికారులు జాగ్రత్త పడ్డారన్నారు. దిద్దుబాటు చర్యలు చేపట్టారని తెలిపారు. ఇందులో భాగంగా ఫామ్ 7 ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేశారన్నారు.. 12 మంది బిఎల్‌ఓలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారన్నారు.. వాస్తవంగా 189 మంది ఈ కుట్రలో భాగస్వాములయ్యారని, వీరికి దాదాపు 12 వందల మంది సహాయ సహకారాలు అందించారన్నారు. వీరు ఓటిపి షేర్ చేసిన వారిలో ఉన్నారని తెలిపారు.. సమగ్ర విచారణ చేయలేదన్నారు.. కంటి తుడుపు చర్యలు మాత్రమే చేపట్టారని దుయ్యబట్టారు. కోర్టులను తప్పుదోవ పట్టించారని అన్నారు. భారత ఎన్నికల సంఘాన్నికూడ తప్పుదారి పట్టించారని ఆరోపించారు.. అధికారులు కూడ ఇందులో భాగస్వాములే అని ఆరోపించారు.

# కులదైవ దర్శనం, అత్తమామలకు నివాళులు మెట్టినిల్లు నారావారిపల్లిలో నారా భువనేశ్వరి



**చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మెట్టినిల్లు నారావారిపల్లిలో మంగళవారం నారా భువనేశ్వరి తమ కులదైవమైన నాగాలమ్మ, గ్రామదేవత సత్యమ్మలను దర్శించుకున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరశిస్తూ నారావారిపల్లిలో బుధవారం నుండి ఆమె "నిజం గెలవాలి" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందుగా ఇక్కడికి చేరుకున్న ఆమె తమ కులదైవం, గ్రామదేవతలను దర్శించుకుని అత్తమామలు నారా కర్జూరనాయుడు, నారా అమ్మణమ్మ సమాధుల వద్దకు చేరుకుని ఘన నివాళులర్పించారు. నారావారిపల్లిలోని స్వగృహంలో ఇక్కడికి చేరుకున్న ప్రజల కష్టాలను తెలుకున్నారు. అదేవిధంగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు అగరాల వద్ద నిర్వహించతలపెట్టిన "నిజం గెలవాలి" కార్యక్రమంపై చంద్రగిరి ఎఎల్‌ఏ అభ్యర్థి "పులివర్తి నాని" ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. "నిజం గెలవాలి" కార్యక్రమం విజయవంతం చేయడానికి చేపడుతున్న చర్యలపై ఆరాతీస్తూ పలు సూచనలు చేశారు. అంతకుముందు పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి, పులివర్తి వినీల్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

# పుంగనూరులో బిసిలపై జరిగిన దాడులపై విచారణ చేయరెందుకు?

## - పసుపు రంగును చూసి భయపడుతున్న వైఎస్సార్సీ శ్రేణులు
## -టిడిపి సీనియర్ నేత కొల్లు రవీంద్ర



**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు రాసిన లేఖపై విచారణ చేయిస్తారు కానీ, పుంగనూరులో బిసిలపై జరిగిన దాడులపై విచారణ చేయరని, చంద్రబాబు లోకేష్‌లను చూస్తే భయపడే జగన్ ఇవుడు పసుపు చొక్కాను చూసిన భయపడుతున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతోమాట్లాడారు.. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో సామాన్య ప్రజలువేరే ప్రాంతానికి వెళ్లాలన్నా, భయపడుతున్నారని అనాననరు. వీసాలు తీసుకెళ్లాలనే విధంగా పరిస్థితిఉందన్నారు.. మొన్న పుంగనూరులో జరిగిన సంఘటనను బట్టి ఈ విషయం నిర్ధారణ అవుతోందన్నారు. మనం ప్రజాస్వామ్యంలోఉన్నామా? లేక ఒక నియంత పాలనలోఉన్నామా? అనే అనుమానం కలుగుతోందన్నారు.. ఉత్తరాంధ్ర ప్రాంతఆనికి చెందిన కొందరు సైకిల్ యాత్రగా వెళ్తుంటే, పుంగనూరులోవారికి అవమానం జరిగిందన్నారు. బట్టలూడదీసి కొట్టారన్నారు. ఈ ఏరియాకు రావటానికి మీరెవరని చెప్పి దాడి చేశారని అన్నారు. అసలు ఎటు వెళ్తోంది ఈ రాష్ట్రం.. అని ఆవేదన వ్యక్తం చేశారు.. పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. పుంగనూరును ఏమైనా రిజర్వు జోన్‌లో పెట్టారా? పుంగనూరు ఏమైనా పెద్దిరెడ్డి జాగీరా? అని ప్రశ్నించారు.. అనుమతులు తీసుకుని రావాలా? అంటూనిలదీశారు.. ఈ వైకాపా నాయకులకు బిసిలంటే ఎంతకంత చులకని అని ప్రశ్నించారు.. పుంగనూరులో బిసిలపై జరిగిన దాడి విషయంలోడిజిపి ఇంతవరకు స్పందించలేదన్నారు. పుంగనూరులో నడిరోడ్డుమీద బట్టలూడదీసి కొట్టారని, ఉత్తరాంధ్రకు చెందిన బిసి వర్గాలు వస్తే చేసిన అవమానం అంతా ఇంత కాదన్నారు.. ఈ సంఘటన పట్ల డిజిపి బాధ్యత వహించాలన్నారు.. చంద్రబాబు రాసిన లేఖపై నిమిషాల్లో విచారణ చేసి చట్టరీత్యా శిక్షిస్తామంటున్నారు.. చంద్రబాబు, లోకేష్‌లను చూస్తే భయపడే జగన్ ఇపుడు పసుపు రంగును చూసినా భయపడుతున్నారని పేర్కొన్నారు.. వైకాపాను గద్దె దించటమే లక్ష్యంగా ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి ఏం చేశారని, వైకాపా నాయకులు సామాజిక బస్సుయాత్రలు చేస్తున్నారన్నారు. బిసిలు, ఎస్సీలు, ఎస్టీల శవాలపై మీరు బస్సుయాత్రచేస్తారా? వందలాది మందిని పొట్టనబెట్టుకున్నారని విమర్శించారు.. వేలాది మందిపై అక్రమ కేసులు పెట్టించి జైళ్లలో పెట్టించారన్నారు.. తోట చంద్రయ్యను నడిరోడ్డుపై కోడిని కోసినట్టు పీక కోశారని, రాయలసీమలో బిసి సోదరులను అవమానపరుస్తున్నారని పేర్కొన్నారు.. ఏ రకంగా సామాజిక న్యాయం చేస్తారని., నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటారు వారికి ఇంతవంరకు ఏంచేశారని రవీంద్ర నిలదీశారు.. ఏరంగంలో చూసినా మీ సామాజిక వర్గంవారే ఉన్నారని, వాళ్ల పదవుల కోసం దళితుల జీవితాలను మీ కాళ్లకింద పెట్టాల్సి వస్తోందన్నారు. గతంలో వైకాపా చేసిన బస్సుయాత్రల్లో జనాలు లేక రికార్డు డ్యాన్సులు పెట్టుకుని జనాన్ని రప్పించుకున్నారని అనాననరు. బిసి, ఎస్సీ, స్లబ్‌ప్లాన్ నిధులు ఏమయ్యాయని రవీంద్ర నిలదీశారు. ఈనాలుగున్నరేళ్లలో ఒక్క పైసా కూడా ఖర్చుపెట్టలేదన్నారు. ఎస్సీ సోదరులకు చెందిన అసైన్డ్ భూములు లాక్కున్నారని విమర్శించారు.. బిసిలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను బలవంతంగా మీ అధికారులను పెట్టి లాక్కున్నారని అన్నారు. వైకాపా నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుని కోట్లుగడిస్తున్నారని అన్నారు.

# ఎన్‌సిటిఇ దక్షిణప్రాంత కమిటీ సభ్యుడిగా ఒయు ప్రొఫెసర్ పారిపల్లి శంకర్

### ఉత్తర్వులిచ్చిన ఎన్‌సిటిఇ ఛైర్మన్

హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్తః నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) సౌథరన్ రీజినల్ కమిటీ సభ్యుడిగా ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమితులయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పారిపల్లి శంకర్‌ను ఎన్‌సీటీఈ సౌథన్ రీజినల్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఎన్‌సీటీఈ ఛైర్మన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఆ పదవిలో రెండేళ్లపాటు లేదా కొత్తకమిటీ నియమితులయ్యే వరకు ఆయన పదవిలో కొనసాగుతారు. శంకర్ ఎడ్‌సెట్-2023 కో కన్వీనర్‌గా పనిచేశారు.

